- సీఎం కేసీఆర్ కృషితో ప్రతినెలా రూ.4,016 పింఛన్
- కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్తెసరు పింఛన్లు
- గ్రామాల్లోకి వచ్చే ఇతర పార్టీల లీడర్లను ప్రజలు నిలదీయాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి
- ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- దివ్యాంగులను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలి
- దివ్యాంగుల రాష్ట్ర కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి
- హుస్నాబాద్‌లో దివ్యాంగుల నియోజకవర్గ స్థాయి సమ్మేళనం
- పెద్దఎత్తున హాజరైన దివ్యాంగులు

# దివ్యాంగులకు భరోసా

## సమైక్య పాలనలో నిరాదరణకు గురైన దివ్యాంగులు



హుస్నాబాద్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

హుస్నాబాద్, అక్టోబర్ 1 : సమైక్య పాలనలో దివ్యాంగులు నిరాదరణకు గురయ్యారని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి



హాజరైన దివ్యాంగులు

వినోద్‌కుమార్ అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం దివ్యాంగులకు రికార్డు స్థాయిలో పింఛన్ ఇస్తున్న దని తెలిపారు. ఆదివారం హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) గ్రామ శివారులోని శుభం గార్డెన్స్‌లో నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల సమావేశానికి ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దివ్యాంగులకు నామమాత్రపు పింఛన్ ఇస్తున్నారని, దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.4.016 పింఛన్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతున్నదన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. 'తెలంగాణ తెస్తమని తెచ్చినం.. అభివృద్ధి చేస్తమని చేసినం.. నీళ్లు, నిధులు ఇస్తమని ఇచ్చినం.. కరెంటు రాదన్నరు.. ఇచ్చి చూపిస్తున్నం.. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నం..' ఇదంతా సీఎం కేసీఆర్ విజన్‌తోనే సాధ్యమైందన్నారు. తెలంగాణకు ముందు రక్తపాతం ఉంటే.. తెలంగాణ వచ్చాక అభివృద్ధి, సంక్షేమం మాత్రమే ఉందనే ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భారీ సాగునీటి ప్రాజెక్టులు నిర్మించుకొని కరువును పారదోలుతున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. జిల్లాకో మెడికల్ కళాశాల వస్తుందని ఎవ్వరు కూడా ఊహించలేదన్నారు. ఏటా 10వేల మంది డాక్టర్లను తయారు చేస్తున్నామని చెప్పారు. ఇన్ని చేస్తున్న సీఎం కేసీఆర్‌ను, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. గ్రామాలకు వచ్చే ఇతర పార్టీల నాయకుల అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టడంతో పాటు ఒక్కొక్కరు మరో నలుగురితో కారు గుర్తుకు ఓటు వేయించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ, సిద్దిపేట జడ్పీ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, వైస్‌చైర్మన్ అయిలేని అనితారెడ్డి, ఎంపీపీలు మానస, మాలోత్ లక్ష్మి, కొక్కుల కీర్తి, ప్రభాకర్‌రెడ్డి, అనిత, స్వప్న, జడ్పీటీసీ భూక్యా మంగ, గీకురు రవీందర్, మార్కెట్ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనీతిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకట్రామ్‌రెడ్డి, ఎండీ అన్వర్, ఆవుల మహేందర్, పెసరు సాంబరాజు, దివ్యాంగుల సంఘం నాయకులు రాజిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అన్న సమ్మయ్య, చట్టూరి రాజు, తిరుపతిరెడ్డి, సత్యం, సరిత, వెంకటేశ్, రాములు, ఏడు మండలాల నుంచి సుమారు 4వేల మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

### దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి
**-ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. సదరన్ సర్టిఫికెట్ ఉన్న వారందరికీ త్వరలోనే పింఛన్ వస్తుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అత్యధికంగా 11,800మంది దివ్యాంగులు ఉన్నారని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఎన్ని నిధులైనా కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇన్ని చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాల్సిన బాధ్యత దివ్యాంగులపై ఉందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గులాబీ జెండా మూడో సారి రెపరెపలాడించడంలో దివ్యాంగులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### దివ్యాంగులకు దేవుడు శాపం పెట్టాడు.. సీఎం కేసీఆర్ ఆదరిస్తున్నడు

**తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ : వాసుదేవరెడ్డి.**



దివ్యాంగులకు దేవుడు శాపం పెడితే.. సీఎం కేసీఆర్ ఆదరిస్తున్నారని తెలంగాణ దివ్యాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి అన్నారు. దివ్యాంగుల పింఛన్‌ను దేశంలో ఎక్కడా లేనివిధంగా అత్యధికంగా ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో 5.20లక్షల దివ్యాంగులకు ఏటా రూ. 10.310కోట్ల పింఛన్ ఇస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చి నెరవేరని హామీలు ఇస్తుంటారని, దివ్యాంగులు నమ్మవద్దని సూచించారు. రాష్ట్రంలో స్వర్ణయుగం తెస్తున్న సీఎం కేసీఆర్‌ను, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తెచ్చుకోవడంలో దివ్యాంగులు కీలకపాత్ర పోషించాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో వొడితెల సతీశ్‌కుమార్ హ్యాట్రిక్ గెలుపులో దివ్యాంగులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ హామీలు ఓ బూటకం

- ఇన్నేండ్లు చేయనోళ్లు ఇప్పుడు చేస్తారా?
- కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్




వడ్లూర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి, అక్టోబర్ 1: కాంగ్రెస్ నాయకుల హామీలు ఓ బూటకం.. ఇన్నేండ్లు చేయనోళ్లు ఇప్పుడు చేస్తారా... ప్రజలు వారి మాటలు నమ్మే స్థితిలో లేరని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని వీరాపూర్‌లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు, రెడ్డి సంఘ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, వడ్లూర్‌లో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్లూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మలేకం లేకనే, ఆ పార్టీ నాయకులు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు కుట్రచేస్తున్నారని మండిపడ్డారు. పగటి బిచ్చగాళ్ల మాదిరిగా ఎన్నికల వచ్చినప్పుడు వచ్చే ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ 50 ఏండ్లలో చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లలో దేశం గర్వించేలా చేసి చూపెట్టారన్నారు. కాంగ్రెస్‌కు రాష్ట్రంలో నూకలు చెల్లాయని తెలిసి గ్యారంటీల పేరుతో ప్రజల్లోకి వస్తున్నారన్నారు. ఆ పార్టీ నాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఏ పార్టీలో ఉంటాడో ఆయనకే గ్యారంటీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హామీలు అమలు చేస్తామనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. గుండారంలో రెడ్డి సంఘ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. వడ్లూర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాల వేసి నివాళులర్పించారు.

**జోరుగా చేరికలు**

ముత్తన్నపేట, వడ్లూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా పార్టీలోకి రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జడ్పీటీసీ కనగండ్ల కవిత, పార్టీ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చంద్రకళ, సర్పంచులు నలువల అనిత, గన్నమనేని అనిత, కనగండ్ల రాజేశం, చెట్టి లావణ్య, ఎంపీటీసీ లత, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



మెడికల్ దవాఖాన పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్

# ప్రారంభానికి సిద్ధం చేయండి

- కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్
- వెయ్యి పడకల ప్రభుత్వ దవాఖాన పనులను పరిశీలించి కలెక్టర్



వెయ్యి పడకల దవాఖాన

సిద్దిపేట, అక్టోబర్ 1 : వెయ్యి పడకల ప్రభుత్వ దవాఖానను త్వరలో ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ అన్నారు. ఆదివారం సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎన్సాన్‌పల్లి గ్రామ శివారులో 28 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న వెయ్యి పడకల ప్రభుత్వ దవాఖాన పనులను క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు దృఢ సంకల్పంతో చేపట్టిన ప్రాజెక్టు వెయ్యి పడకల దవాఖానను త్వరలో ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. చిన్న చిన్న పనులను పూర్తి చేయాలన్నారు. దవాఖాన లోపల అధికారులతో కలిసి కలియతిరిగారు. మరుగుదొడ్లలో రన్నింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ కలెక్షన్, తాగునీటి వసతి సైతం అందించాలని టీఎస్ఎంఎస్ఐడీసీ ఇంజినీర్ అధికారులకు సూచించారు. పనులు పూర్తయిన వెంటనే లోపల, బయట ఎలాంటి చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయాలని, ప్రతి డిపార్ట్‌మెంట్ సులభంగా అర్థమయ్యేలా ప్రతి రూమ్‌కు నంబర్లు, పేర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట డీఎంఈ రమేశ్‌రెడ్డి, మెడికల్ కళాశాల డైరెక్టర్ విమలాథామస్, డీఎంహెచ్‌వో డాక్టర్ కాశీనాథ్, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీ కె. చంద్రశేఖర్‌రెడ్డి, సీఈ రాజేందర్ కుమార్, ఎస్ఈ సురేందర్‌రెడ్డి, డీఈ విశ్వప్రసాద్, ఈఈ శ్రీనివాస్, మెడికల్ కళాశాల సిబ్బంది ఉన్నారు.